JAYABHERIDAILY.COM

ప్రభాత జయభేరి

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజ్‌గిరి I ఆదివారం 15-11-2026

Medchal - Malkajgiri I Sunday 15-11-2026

Follow: jayabherinews

సంపుటి : 03 I సంచిక : 165

పేజీలు : 8 I వెల : 5

Vol. 03 I Issue 165 I Pages : 8 I ₹: 5





గిగ్ కార్మికులకు గోల్డెన్ గ్యారెంటీ!

శిల్పారామం నుంచి జయభేరి వరకు భారీ బైక్ ర్యాలీ

- రూ.5 లక్షల జీవిత బీమా.. రూ.10 లక్షల ఆరోగ్య భద్రత
- రాహుల్ సమక్షంలో గిగ్ వర్కర్లకు సర్కార్ సంక్షేమ కానుక!
- దేశానికి దిక్సూచిగా తెలంగాణ గిగ్ వర్కర్ల చట్టం!

జయభేరి, హైదరాబాద్:

గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమం దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఆన్‌లైన్ డెలివరీ, క్యాబ్ సర్వీసులు తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక విధానాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి. లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కలిసి ఆవిష్కరించారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల నమోదుకు సంబంధించిన ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రారంభించారు. దేశ

...మిగతాది 2 లో

టాలీవుడ్ లో విషాదం

- సీనియర్ నటుడు గిరిబాబు కన్నుమూత
- అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన గిరిబాబు
- గిరిబాబు వయసు 80 సంవత్సరాలు
- 600కి పైగా చిత్రాల్లో నటించిన గిరిబాబు



జయభేరి, హైదరాబాద్:

తెలుగు చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్ కొండాపూర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నేడు తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో టాలీవుడ్ పరిశ్రమలో విషాద ఛాయలు అలముకున్నాయి. గిరిబాబు పూర్తి పేరు యర్రా శేషగిరిరావు. ఆయన 1946 జూన్ 8న ఉమ్మడి ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించారు. చిన్న తనం నుంచే నాటకాలు, కళారంగంపై ఉన్న ఆసక్తితో ఆయన సినిమా రంగం వైపు అడుగులు వేశారు. 1973లో విడుదలైన 'జగమే మాయ' చిత్రంతో ఆయన నటుడిగా తెండితెరకు పరిచయమయ్యారు. ప్రారంభంలో కథానాయకుడిగా కొన్ని సినిమాలు చేసినప్పటికీ, ఆ తర్వాత ప్రతినాయకుడిగా (విలన్), హాస్య నటుడిగా, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా మారి తనదైన ప్రత్యేక శైలితో ప్రేక్షకుల అభిమానాన్ని

...మిగతాది 2 లో

చాయ్ తాగిన చోటే సమాధానం చెప్పాలి!



- అశోక్ నగర్‌కు రావాలంటూ ఖాళీ కుర్చీతో నిరసన!
- ఏడాదికి 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైంది?
- మూడేళ్లు గడిచినా ఉద్యోగాల భర్తీ ఏదంటూ బీఆర్ఎస్వీ నాయకుల ప్రశ్న
- ఉస్మానియా యూనివర్సిటీలో వినూత్న నిరసన.. రాహుల్ మళ్లీ చాయ్ తాగాలని డిమాండ్
- హామీలు గుర్తుచేస్తూ రాహుల్‌కు విద్యార్థుల చాయ్ నిరసన!

జయభేరి, హైదరాబాద్ :

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. ఎన్నికలకు ముందు అశోక్ నగర్‌లో నిరుద్యోగులతో కలిసి చాయ్ తాగిన రాహుల్ గాంధీ, ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని బీఆర్ఎస్వీ నాయకులు గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా ఉద్యోగాల భర్తీపై

...మిగతాది 2 లో



ప్రజాస్వామ్యానికి ప్రపంచ సమరం.. నియంతృత్వానికి చరమగీతం!

- ప్రపంచానికి రేవంత్ రెడ్డి పిలుపు.. ఐక్యంగా పోరాడుదాం!
- ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రపంచమంతా ఏకం కావాలి!
- నియంతృత్వ శక్తులపై సమష్టి పోరాటం.. సంపన్నుల కోసం కాదు.. సామాన్యుల కోసం ప్రభుత్వాలు పనిచేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

జయభేరి, హైదరాబాద్:

ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజాస్వామికవాదులంతా ఏకమై పోరాడాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజాస్వామిక శక్తులన్నీ చేతులు కలపాలని కోరారు. ప్రభుత్వాలు సంపన్నుల ప్రయోజనాల కోసం కాకుండా సామాన్య ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో రెండు రోజుల పాటు నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 ముగింపు సమావేశంలో 'దెలివరింగ్ గ్లోబల్ జస్టిస్' (ప్రపంచ న్యాయం సాధన) అంశంపై ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఈసదస్సుకు 70 దేశాల నుంచి ప్రతినిధులను ఆహ్వానించామని, ప్రపంచవ్యాప్తంగా ఒకే ఆలోచన ధోరణికి కలిగిన ప్రజాస్వామికవాదులు, ప్రభావశీల వ్యక్తులను ఒకే వేదికపైకి తీసుకురావడంలో భారత్ సమ్మిట్ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

ప్రస్తుతం ప్రపంచంలో రెండు విభిన్న శక్తుల మధ్య పోరాటం కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒకవైపు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, రాజ్యాంగం, చట్టబద్ధ పాలనను పరిరక్షించాలని కోరుకునే శక్తులు ఉంటే.. మరోవైపు ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీన పరిచి నియంతృత్వాన్ని రుద్దాలని ప్రయత్నించే శక్తులు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడికీ ఓటు హక్కు ఉండాలని ప్రజాస్వామికవాదులు కోరుకుంటుంటే, నియంతృత్వ ధోరణులు కలిగిన శక్తులు తమకు అనుకూలమైన వర్గాలకే హక్కులను పరిమితం చేయాలని చూస్తున్నాయని విమర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తాము పోరాడుతుంటే.. కొందరు మాత్రం అధికారం, సంపదను కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం చేయాలని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

...మిగతాది 2 లో

మసాలా వ్యాఖ్యతో మంటలు.. చంద్రబాబుకు విజయ్ పార్టీ సవాల్!

- తమిళనాడుకు మసాలా కావాలా? ఏపీకి ఫలితాలు కావాలి!
- మసాలా అంటూ చంద్రబాబు కౌంటర్.. విజయ్ పార్టీ సైక్లాక్!
- చంద్రబాబు వ్యాఖ్యలతో దక్షిణాది రాజకీయాల్లో దుమారం
- దావోస్ వేదికగా తేల్చుకుందాం.. పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనలో ఎవరు నంబర్ వన్?
- 2027 జనవరిలో పనితీరుపై బహిరంగ సవాల్



జయభేరి, విజయవాడ, నవంబరు 14 :

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన అంశం రాజకీయ వివాదానికి దారితీసింది. విశాఖపట్నంలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన 'మసాలా' వ్యాఖ్యలు తమిళనాడు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పరిశ్రమల తరలింపుపై విలేకరి అడిగిన ప్రశ్నకు స్పందించిన చంద్రబాబు.. "మీకు మసాలా కావాలి..నాకు ఫలితాలు కావాలి" అంటూ చమత్కరించారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రెండు రాష్ట్రాల మధ్య మాటల యుద్ధానికి తెరలేపాయి. పెట్టుబడిదారులు తమ వ్యాపారాలకు అనుకూలమైన ప్రాంతాలనే ఎంచుకుంటారని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాల మధ్య పారిశ్రామిక పోటీ సహజమని స్పష్టం చేశారు. పరిశ్రమల స్థాపన ప్రారంభ దశలో రాయితీలు ఇవ్వడం అవసరమని, పారిశ్రామిక వృద్ధి బలపడిన తర్వాత వాటిని క్రమంగా తగ్గించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని వివరించారు. ఏపీలో అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాల పట్ల పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారని, భారీ పెట్టుబడులకు ముందుకొస్తున్నారని తెలిపారు. చంద్రబాబు వ్యాఖ్యలపై తమిళనాడులో అధికారంలో ఉన్న విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. పార్టీ అధికార ప్రతినిధి, సీనియర్ అడ్వొకేట్ సత్యకృష్ణన్ మూటుగా స్పందించారు.

...మిగతాది 2 లో

